**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 10.05.2026** **సమయం: 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ – ఈ రోజు హైదరాబాద్ లోని హెచ్ఐసిసి నుంచి సుమారు 9వేల 400 కోట్ల రూపాయల విలువైన ఆరు ప్రాజెక్టులకు వర్చువల్ గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, జాతికి అంకితం చేశారు.
2. తమిళగ వెట్రి కజగం - TVK అధినేత సి. జోసెఫ్ విజయ్, ఈరోజు తమిళనాడు ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.
3. అస్సాంలో డాక్టర్ హిమంత బిస్వా శర్మ - బిజెపి శాసనసభా పక్ష నేతగా, అలాగే NDA శాసనసభా పక్ష నేతగా ఎన్నికయ్యారు.
4. ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈరోజు తన మంత్రివర్గాన్ని విస్తరించారు.
5. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా, ఈ రోజు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు - చెన్నై సూపర్ కింగ్స్ కు 204 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్ధేశించింది.

..............................................................

**REV PM-HYDERABAD**

దేశ వికాసానికి రాష్ట్రాల వికాసం ఎంతైనా అవసరమని, 2047 వికసిత్ భారత్ స్వప్నానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని హెచ్ఐసిసి నుంచి సుమారు 9వేల 400 కోట్ల రూపాయల విలువైన ఆరు ప్రాజెక్టులకు

వర్చువల్ గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మోదీ గడిచిన 12 యేళ్లలో భారత ప్రభుత్వం మోడర్న్ కనెక్టివిటీమీద ఫోకస్ చేసిందని, ముఖ్యంగా రోడ్లు, రైల్వేలు, ఎయిర్ వేల కనెక్టివిటీ పెంచుతూ దేశ అభివృద్ధికి గణనీయమైన కృషి చేసిందని అన్నారు. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రైల్వేల అభివృద్ధికి వెయ్యి కోట్లు బడ్జెట్ లో కేటాయించగా.. కేవలం తెలంగాణకే ఇప్పుడు బడ్జెట్ లో 5వేల 500కోట్ల రూపాయలు కేటాయింపులు చేశామని, మరో 5వేల కోట్ల రూపాయల విలువైన రైల్వే ప్రాజెక్టులు వివిధ స్థాయిల్లో ఉన్నాయని నరేంద్రమోదీ చెప్పారు.

**బైట్ - ప్రధానమంత్రి**

వరంగల్ పీఎం మిత్ర పార్క్ ను ప్రారంభించిన ప్రధానమంత్రి.. భారతదేశంలో టెక్స్ టైల్ పరిశ్రమ పురోభివృద్ధికి పిఎం మిత్ర వరంగల్ పార్కు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్ పవర్ రంగంలో దేశం ప్రపంచంలోనే ఉన్నత స్థాయికి చేరుకోవడానికి పలు సంస్కరణలు చేపట్టామని ఎల్పీజీ, గ్యాస్, సీఎన్జీ ఆధారిత వ్యవస్థల గురించి విదేశాలమీద ఆధార పడకుండా ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. ఎంఎస్ఎంఈ స్టార్టప్ లు, ఉపాధి, వికసిత్ భారత్ సాధనకు దోహద పడతాయని, తెలంగాణ అభివృద్ధితో దేశాభివృద్ధి, వికసిత్ భారత్ లక్ష్యం సాకారం అవుతుందని నమ్ముతున్నట్లు ప్రధానమంత్రి చెప్పారు.

**బైట్ – ప్రధానమంత్రి**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణలో ప్రారంభించడం అదృష్టమని, జాతీయ రహదారుల అభివృద్ధి, రాష్ట్రంలో 42 రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేయడం సంతోష దాయకమన్నారు. మోదీ సహకారంతో రాష్ట్రంలో గత పదేళ్లలో గణనీయమైన అభివృద్ధి కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు.

**బైట్ - కిషన్ రెడ్డి**

........NSD

**హాస్పిటల్**

హైదరాబాద్‌లో అత్యాధునిక సింధు క్యాన్సర్ ఆసుపత్రిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. 1,500 పడకలు, 29 ఆపరేషన్ థియేటర్లతో నిర్మించిన ఈ ఆసుపత్రిలో 33 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో సామాన్యులకు ప్రపంచ స్థాయి చికిత్స అందనుండటంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు.

........ NSD

**మహేష్ కుమార్ గౌడ్**

తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించాలని ఎనిమిది కీలకమైన అంశాలను ఆ లేఖలో ప్రస్తావించారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్ టూ విస్తరణకు వెంటనే ఆమోదం ఇవ్వాలని కోరారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టును జాతీయ స్థాయి పట్టణ నది పునరుద్ధరణ ప్రాజెక్టుగా గుర్తించి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి కేంద్ర మంత్రివర్గ ఆమోదం, రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును పూర్తిగా కేంద్ర నిధులతో చేపట్టాలని కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందరు వరకు పన్నెండు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ నుంచి బెంగళూరు హై స్పీడ్ కారిడార్ నిర్మాణానికి చొరవ చూపాలని అభ్యర్థించారు. ఫ్యాబ్ సిటీ పరిసరాలను సెమీకండక్టర్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద తెలంగాణకు తక్షణ ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర అభ్యంతరం తొలగించేందుకు కేంద్రం మధ్యవర్తిత్వం వహించాలని కోరారు.

.......డెస్క్

## ADD TN - SWEARING-IN

తమిళగ వెట్రి కజగం - TVK అధినేత సి. జోసెఫ్ విజయ్, ఈరోజు తమిళనాడు ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేసిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ముఖ్యమంత్రి

కార్యాలయం ఉన్న ఫోర్ట్ సెయింట్ జార్జ్ - సెక్రటేరియట్ కు చేరుకుని, బాధ్యతల స్వీకరణకు సంబంధించిన దస్త్రాలపై సంతకం చేశారు.

చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ముఖ్యమంత్రి విజయ్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. తన ప్రభుత్వంపై నమ్మకంతో ఉండాలని కోరారు. అందరికీ పారదర్శకమైన పాలనను అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ముఖ్యమంత్రి హోదాలో విజయ్ కీలకమైన దస్త్రాలపై సంతకాలు చేశారు. ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళల రక్షణ కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం, మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం వీటిలో ఉన్నాయి. ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం కోసం రేపు అసెంబ్లీ సమావేశం జరగనుంది.

........NSD

**FUR REV ASSAM ELECTED LEADER**

అస్సాంలో సీనియర్ నాయకుడు డాక్టర్ హిమంత బిస్వా శర్మ - బిజెపి శాసనసభా పక్ష నేతగా, అలాగే NDA శాసనసభా పక్ష నేతగా ఎన్నికయ్యారు. హిమంత బిస్వా శర్మ మంగళవారం నాడు వరుసగా రెండోసారి అస్సాం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు.

........NSD

**EVE. UP CABINET EXPANSION**

ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈరోజు తన మంత్రివర్గాన్ని విస్తరించారు. ఆరుగురు బిజెపి నాయకులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయగా, మరో ఇద్దరు రాష్ట్ర మంత్రులకు పదోన్నతి కల్పించి స్వతంత్ర బాధ్యతలను అప్పగించారు. లక్నోలోని జన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ ఆనందీబెన్ పటేల్ వారితో పదవీ స్వీకార ప్రమాణం చేయించారు.

........NSD

**HM-REVIEW MEETING**

దేశంలో సంభవించే వరదలు, వడగాల్పుల పరిస్థితులను ఎదుర్కోవడానికి ఉన్న సన్నద్ధతను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు సమీక్షించారు. న్యూఢిల్లీలో అమిత్ షా అధ్యక్షతన జరిగిన ఒక ఉన్నత స్థాయి సమావేశంలో ... ప్రాణ, ఆస్తి నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించేలా, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల సంసిద్ధతను, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను, వనరుల వినియోగాన్ని వివిధ విభాగాల మధ్య సమన్వయాన్ని అంచనా వేశారు.

........NSD

**IPL TARGET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా, ఈ రోజు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు - చెన్నై సూపర్ కింగ్స్ కు 204 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రస్తుతం బ్యాటింగ్ చేపట్టిన చెన్నై సూపర్ కింగ్స్ కడపటి సమాచారం అందేసరికి 15 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో జట్టు - నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో జేమీ ఓవర్టన్, అన్షుల్ కాంబోజ్ చెరో 3 వికెట్లు పడగొట్టారు.

ఈ సాయంత్రం, రాయ్‌పూర్‌లో జరిగే మ్యాచ్ లో - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు - ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం అవుతుంది.

........NSD

**SWATI** **EP-I**

**10.05.2026**

**REV PM-HYDERABAD**

Prime Minister Narendra Modi today inaugurated and laid the foundation stone of multiple infrastructure and industrial projects worth

around 9,400 crore rupees at Hyderabad in Telangana.

These projects collectively aim to establish the state as a major manufacturing hub while also strengthening connectivity, generating employment, improving logistics efficiency, enhancing safety, and providing a better travel experience for people.

Addressing the gathering, Prime Minister Modi said, India is effectively managing the energy crisis arising from the West Asia conflict due to the steps taken by the Centre, adding that the restrained use of fuel is the need of the hour. He said imported petroleum products should be used judiciously in accordance with genuine necessity, which will help save foreign exchange and reduce the adverse impact of the ongoing conflict.

**(S/B PM)**

Highlighting India's remarkable ascent to the top tier of global solar power producers in recent years, the Prime Minister noted unprecedented progress in ethanol blending within petrol while detailing the government's sequential energy diversification strategy. He outlined how initial emphasis on universal LPG coverage has evolved toward promoting cheaper piped natural gas distribution and advancing CNG-based systems nationwide. Acknowledging that such comprehensive initiatives enable India to navigate the current global energy crisis.

**(S/B PM)**

Mr Modi said, today, India is advancing on 'reforms express', and also building modern infrastructure. Mr Modi said, he will like to assure every family in Telangana that Centre will continue to work with greater speed to realise your dreams.

Among the major projects unveiled today include, PM MITRA Park in Warangal, also known as the Kakatiya Mega Textile Park. Built at an estimated cost of around 1,700 crore rupees, it is the country's first fully operational PM MITRA Park and is aimed at creating an integrated textile ecosystem under the Centre's "5F" vision - spanning farm, fibre, factory, fashion and foreign markets.

Recalling India's historical prominence as a global economic power when textile industries played a transformational role, the Prime Minister affirmed government's commitment to revitalizing this strategic sector through contemporary initiatives. He added that the PM MITRA Park in Warangal will provide new momentum to the country's textile industry, with participating units in the park set to benefit from multiple central government schemes aimed at boosting manufacturing and exports. He

said, the park will create employment for a large number of people.

**(S/B PM)**

The Prime Minister also laid the foundation stone for the the four-laning of National Highway-167 between Gudebellur and Mahabubnagar as part of the Hyderabad-Panaji Economic Corridor, and the development of the Zaheerabad Industrial Area in Sangareddy district.

The Prime Minister also flagged off several railway and logistics projects, including sections of the Kazipet-Vijayawada rail multi-tracking corridor, the Kazipet Rail Under Rail Bypass, and a new Greenfield Petroleum, Oil and Lubricants (POL) terminal in Hyderabad.

Telangana Governor Shiv Pratap Shukla, Chief Minister A Revanth Reddy, Union Minister G Kishan Reddy and other senior leaders were also present on the occasion.

Later, Prime Minister Modi inaugurated the Sindhu Hospital, a state-of-the-art, cancer-focused multi-super speciality quaternary care not-for-profit institution in Hyderabad. Mr Modi in a social media post, termed it a laudable effort to improve healthcare infrastructure in the city and surrounding areas. He said, the emphasis on integrating latest technology and innovation by the hospital team is appreciable.

Spread across 2.1 million square feet with 18 floors, the hospital has 1,500 beds, more than 150 doctor consultation rooms and 29 advanced operation theatres. Comprehensive care at the hospital spans chemotherapy, radiation therapy, cancer surgeries, bone marrow transplants, advanced critical care and over 33 super specialities, supported by cutting-edge diagnostics, modern laboratory and blood centre facilities. <><><>

**MAHESH SRINIVASA/HYDERABAD/MAIL/PTI/PIB/1840 HRS**

**SANJIO :: KAMINI DP-I 10.05.2026**

**FUR REV ASSAM ELECTED LEADER**

In Assam, Senior leader Dr. Himanta Biswa Sarma has been elected as the leader of the BJP Legislature Party as well as the NDA Legislature Party. Dr. Sarma will sworn-in as the Chief Minister of Assam for the second consecutive term on Tuesday.

**[V/C-RAKESH DOLEY]**

***In the BJP Legislature Party meeting held in Guwahati this***

***morning, a total of eight BJP MLAs, including Ranjeet Kumar Dass, Biswajit Daimary, and Ajanta Neog, proposed Dr. Sarma's name as the leader. The proposal was subsequently seconded by all other MLAs in attendance. Thereafter, in a joint meeting with all AGP and BPF legislators, Dr. Himanta Biswa Sarma was unanimously accepted as the leader of the NDA. Following these formal proposals, BJP Central Observer Jagat Prakash Nadda officially declared Dr. Sarma as the leader of both the BJP and the NDA. After being elected, Dr. Sarma met Governor Lakshman Prasad Acharya at Lok Sewa Bhawan today afternoon. Presenting the signatures of 102 MLAs, Dr. Sarma formally staked his claim to form the new government. The swearing-in ceremony of the BJP-led NDA Government for its third consecutive term will be held on Tuesday at the Veterinary College playground in Khanapara, Guwahati. Rakesh Doley, Akashvani News, Guwahati.***

**<><><> Rakesh Doley/Guwahati/MAIL/1356**

**SANJIO:: KAMINI DP-I 10.05.2026**

**ADD TN - SWEARING-IN**

Tamilnadu Chief Minister and Chief of Tamizhaga Vetri Kazhagam, TVK, C. Joseph Vijay after taking the oath of office also took charge as the Chief Minister of the State today. He went to Fort. St. George where the Chief Minister's office is located and signed the files declaring his taking over. During his address after declaring the oath as a Chief Minister at Jawaharlal Nehru Stadium in Chennai, Chief Minister Vijay appealed to the people to remain confident about his Government and said that he will enable smooth and transparent governance to all.

In the files that he signed declaring the Oath of Office at Secretariat, Chief Minister Vijay signed the files enabling 200 unit of free power to every family, the setting up of a special unit for women safety and a special unit to handle drug smuggling. The Assembly session will be held tomorrow for the swearing in of the MLAs. . Karuppaiah, elected from the Sholavandan Constituency has been appointed as the Pro term Speaker. He will swear in New MLAs and handle the election of the permanent Speaker after swearing in all the elected MLAs. The newly sworn Government also has to prove the majority on or before Wednesday

**<><><> Joy/Chennai/MAIL/1302**

**SWATI::RZ EP-I 10.05.2026**

**EVE. UP CABINET EXPANSION**

In Uttar Pradesh, Chief Minister Yogi Adityanath today expanded his Cabinet with six BJP leaders taking oath as ministers. Additionally, two Ministers of State were elevated and assigned independent charge. Governor Anandiben Patel administered the oath of office and secrecy at a ceremony held at Jan

Bhavan in Lucknow.

Former BJP State President Bhupendra Chaudhary and BJP leader Manoj Pandey were inducted as Cabinet Ministers. State ministers Ajit Pal Singh and Somendra Tomar were promoted and given independent charge.

Meanwhile, Krishna Paswan, Surendra Diler, Hansraj Vishwakarma and Kailash Rajput were inducted as State Ministers.

With the latest expansion, the strength of the Council of Ministers in the 403-member Uttar Pradesh Assembly has reached 60, the maximum permitted strength.

**<><><>**

**SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/1625**

**SWATI EP-I 10.05.2026**

## HM-REVIEW MEETING

Union Home Minister Amit Shah today reviewed the country's preparedness to deal with possible floods and heatwave conditions. Chairing a high-level meeting in New Delhi, Mr Shah assessed the readiness of Central Government agencies, reviewed early warning systems, resource deployment and inter-agency coordination, to ensure zero loss of life and minimal loss of property. The Minister also reviewed the progress of long-term flood mitigation measures being taken across the country, including protection of critical infrastructure projects, river management initiatives and scientific advancements in forecasting. During the meeting, community awareness, resilience-building programmes for preventing loss of life and property and ensuring adequate stock of essential relief materials and medical preparedness were also discussed. <><><> **DIPENDRA/1714**

**SWATI EP-II 10.05.26**

## IPL TARGET

In IPL Cricket, Lucknow Super Giants have set a target of 204 runs for Chennai Super Kings at MA Chidambaram Stadium in Chennai. In reply, Chennai Super Kings were _______ for _____ in ______ overs, when reports last came in. Earlier, put into bat, Lucknow posted 203 runs for the loss of 8 wickets in their allotted 20 overs. Josh Inglis played a blistering knock of 85 runs off 33 balls, while Shahbaz Ahmed added 43 runs. For Chennai Super Kings, Jamie Overton and Anshul Kamboj took 3 wicket each.

In another fixture, Royal Challengers Bengaluru will face Mumbai Indians in Raipur. The match is scheduled to begin at 7:30 PM. <><>

**RUPESH/NET/ 1741 HRS**